విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

వైసీపీని గద్దె దించడమే లక్ష్యం: జీవీఎల్

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ప్రజలను కష్టాలకు గురిచేస్తున్న వైసీపీ సర్కార్‌ను గద్దెదించడమే తమ లక్ష్యమని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆయన ఆదివారం గుంటూరు విచ్చేశారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జీవీఎల్ మాట్లాడుతూ వాజ్‌పేయి యుగపురుషుడు, గొప్ప దార్శనికుడని, ఫోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించిన ధీరుడని కొనియాడారు. వైసీపీ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారన్నారు. టీడీపీ అధికారంలోకి రావాలని ప్రజలెవ్వరూ అనుకోవడం లేదని, ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నారని చెప్పారు. మూడున్నరేళ్ళుగా రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని ఆరోపించారు. ఐటీ రంగాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలిస్తే ఏపీలో ఉంటాం... ఓడితే హైదరాబాద్‌లో ఉంటాం అన్నట్లు పరిస్థితి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూపూడి రంగరాజు, కాయితి సైదారెడ్డి, దారా సాంబయ్య, చందు సాంబశివరావు, మాగంటి సుధాకర్ యాదవ్, తాళ్ల వెంకటేష్ యాదవ్, అమ్మిశెట్టి ఆంజనేయులు, తోట రామకృష్ణ, రాచుమల్లు భాస్కర్, అప్పిశెట్టి రంగా, కుమార్ గౌడ్, గారపాటి పూర్ణ, పాలపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

97 మందికి కంటి వైద్యం

విశాలాంధ్ర-తాడికొండ : టీడీపీ సీనియర్ నాయకులు బండ్ల కోటేశ్వరరావు మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం తాడికొండ జీవీకే హైస్కూల్లో ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరంలో 97 మందికి వైద్య సహాయం అందించినట్లు నిర్వాహకులు బండ్ల కోటేశ్వరరావు తెలిపారు. కంటి వైద్య శిబిరానికి మొత్తం 163 మంది హాజరయ్యారని వారు తెలిపారు. వీరికి శంకర కంటి ఆసుపత్రి ద్వారా ఉచితంగా వైద్య సహాయం కళ్లజోళ్లు పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో వైద్యులు మనీషా సోనాలి, రవికుమార్, టీడీపీ నాయకులు ధూళిపాళ్ళ ఏసుబాబు, దనేకుల నాగేశ్వరరావు, దనేకుల హరిబాబు, నీరుకొండ పెద్దబ్బాయి, ముప్పాళ్ళ సదాశివరావు, మోరకొండ రవి పాల్గొన్నారు.

ముగిసిన నారెడ్కో ప్రాపర్టీ షో-2022

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు శుభం కన్వెన్షన్‌లో గత మూడు రోజులుగా ప్రజల ఆదరాభిమానాలతో జరుగుతున్న నారెడ్కో ప్రాపర్టీ షో-2022 ఆదివారం విజయవంతంగా ముగిసింది. ముఖ్యఅతిధిగా విచ్చేసిన నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు మాట్లాడుతూ ధరలు ప్రజలకు అందుబాటులో ఉంచుతూ వారి సొంత ఇంటి కలలు నెరవేర్చడానికి ఏర్పాటు చేసిన నారెడ్కో ప్రాపర్టీ షో విజయవంతంగా ముగించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. గుంటూరు-విజయవాడ పరిసరాల నగరాలు ఎంతో త్వరగా అభివృద్ధి చెందుతున్నాయని, ఏటుకూరు, బుడంపాడు, నందివెలుగు రోడ్డు, నల్లపాడు, గోరంట్ల ఇలా నాలుగు దిక్కుల నగరీకరణ ఎంతో త్వరగా విస్తరిస్తూ దినజనాభివృద్ధి అనేది జరుగుతుందన్నారు. మూడు రాజధానుల విషయంలో సందిగ్ధత ఉన్నప్పటికీ గుంటూరు-విజయవాడ నగరాలలో అభివృద్ధి ఎక్కడా ఆగలేదన్నారు. రోడ్ల విస్తరణలో బిల్డర్స్ అసోసియేషన్ వారి పాత్ర ప్రముఖంగా ఉండాలని కోరారు. బిల్డర్స్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నారెడ్కో గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ బత్తుల సురేష్ బాబు, మామిడి సీతారామయ్య, హరిశంకర్ రెడ్డి, మల్లికార్జునరావు, టి.యోగయ్య, యాగంటి దుర్గాప్రసాద్, ప్రోగ్రాం మేనేజర్ రావూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాజపేయి జయంతి

విశాలాంధ్ర-గుంటూరు : పశ్చిమ నియోజకవర్గం లోని నాలుగో మండలంలో మాజీ ప్రధానమంత్రి వాజపేయి జయంతిని ఆదివారం మండల అధ్యక్షుడు పెమ్మరాజు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాగంటి సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమ్మిశెట్టి ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు ఏమని మాధవ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు అశోక్, కృష్ణ చైతన్య, రాష్ట్ర మీడియా ఇంచార్జ్ వెలగలేటి గంగాధర్, సురేష్ చౌదరి, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

21వ వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర-తాడేపల్లి : మహానాడులోని 21వ వార్డులో మాజీ కౌన్సిలర్ చిన్నపోతుల చిన్నా ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా తాడేపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు పాల్గొన్నారు. వార్డు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్

విశాలాంధ్ర-దుర్గి: మండలంలో ఆదివారం క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సమేతంగా చర్చిలకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. దైవసేవకులు, పాధర్లు, పాస్టర్లు ప్రభువు సందేశమిచ్చారు. ఈ సందర్భంగా చర్చిలను రంగులు, విద్యుత్ బల్బ్‌లతో అలంకరించారు.

క్రీస్తు జన్మదినం.. లోకానికి పర్వదినం: బిషప్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: లోక రక్షకుడైన యేసు క్రీస్తు జన్మదినం ఈ లోకానికి పర్వదినమని, ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకొనే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని గుంటూరు పీఠాధిపతులు రైట్.రెవ.డా. చిన్నాబత్తిని భాగ్యయ్య అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన గుంటూరు జిల్లా మండల కేంద్రమైన ఫిరంగిపురంలో బాల యేసు కథెడ్రల్ దేవాలయంలో క్రీస్తు జయంతి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిషప్‌ను దేవాలయ విచారణ గురువులు రెవ.డా.పామిశెట్టి బాలస్వామి. కమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులు ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా నిర్వహించిన దివ్య పూజా బలి కార్యక్రమంలో పీఠాధిపతులు భక్తులకు క్రీస్తు పుట్టుకను గురించి దైవ సందేశాన్ని భోధించారు. పాపము నుంచి పుణ్యలోకానికి మానవుని నడిపించేందుకు సమస్త మానవాళి రక్షణ ఆనందాన్ని పంచేదే క్రిస్మస్ పండుగన్నారు. బెత్లెహేమ్ నగర్‌లో మనలందరిని రక్షించేందుకు జన్మించిన యేసు క్రీస్తును అనుసరించి మానవ జీవితాలను ధన్యం చేసుకోవాలని బోధించారు. క్రీస్తు జయంతి మహోత్సవాలకు రాష్ట్రంలోని సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన వేలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. భక్తులు దేవాలయంలో కొవ్వొత్తులు వెలిగించి మొక్కుబడులను తీర్చుకున్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా జిల్లా పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు తుళ్ళూరు డీఎస్పీ పోతురాజు ఆధ్వర్యంలో సి.ఐ. ఆల్తాఫ్, ఫిరంగిపురం ఎస్.ఐ. లక్ష్మీనారాయణరెడ్డి పర్యవేక్షించారు. తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పాల్గొన్నారు. భక్తుల సహాయ సహకారాలతో ఉత్సవాలు విజయవంతంగా జరుగుతున్నట్లు పాదర్ తెలిపారు.

జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన జాన్సన్

విశాలాంధ్ర-తెనాలి : తెలుగు సినీ వినీలాకాశంలో కథ, మాటలు, పాటల రచయితగా, నాటక రంగంలో కవి, నటుడు దర్శకుడుగా మోదుకూరి జాన్సన్ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని వక్తలు నివాళులర్పించారు. తెనాలి గాంధీనగర్‌లో బొల్లిముంత ఫౌండేషన్ హాలులో అభ్యుదయ కళా సమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, మోదుకూరి జాన్సన్ కల్చరల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జాన్సన్ 34వ వర్ధంతి సభను నిర్వహించారు. అరసం తెనాలి అధ్యక్షుడు కనపర్తి బెన్‌హర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మోదుకూరి జాన్సన్ కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటూరు కృష్ణ మాట్లాడుతూ మానవుడు - దానవుడు అనగానే జాన్సన్ ప్రతిరూపం మన ముందు నిలుస్తుందన్నారు. నాటక రంగంలో నటనాలయం పేరు తలిస్తే జాన్సన్ గుర్తుకు వస్తారన్నారు. జాన్సన్ రచనల్లో సామాజిక చైతన్యం, సాంఘిక విప్లవం, కరుణ, దేశభక్తి, రైతుల పట్ల ప్రేమ, రాజకీయ చాతుర్యం, శ్రమజీవి రూపం కనిపిస్తాయన్నారు. చెరగని జ్ఞాపకం పుస్తకం ద్వారా జాన్సన్‌ను తాను వెలుగు తీసుకురావటం గర్వంగా ఉందని కృష్ణ చెప్పారు. విశ్రాంత పోస్టల్ ఉద్యోగి సుద్దపల్లి శరత్ వెంకయ్య మాట్లాడుతూ చలనచిత్ర చరిత్రలో సామాజిక అంశాలతో రచనలు చేసిన వారిలో జాన్సన్ ఒకరన్నారు. మానవుడు - దానవుడు, కరుణామయుడు, దేవాలయం, నేటి భారతం వంటి చిత్రాలకు రచయితగా పనిచేసి చిరస్మరణీయంగా మిగిలారని నివాళులర్పించారు. బొల్లిముంత కృష్ణ, పినపాటి రవికుమార్, లోకం భాస్కరరావు, ఎం.రఘునాధరావు, వెనిగళ్ళ నారాయణప్రసాద్ తదితరులు నివాళులర్పించారు. సభాప్రారంభంలో జాన్సన్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

వాక్యానుసారంగా జీవించాలి

విశాలాంధ్ర-మంగళగిరి: క్రీస్తు బోధనలను వాక్యం ద్వారా వినటం కాకుండా వాక్యానుసారంగా జీవించాలని పాస్టర్ పలగాని తిమోతి సందేశమిచ్చారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మంగళగిరి నగరంలోని పార్క్ రోడ్డు 5వ లైన్ లో గల హెూలీ లార్డ్ పెంతికోస్తు చర్చి నందు శనివారం రాత్రి, ఆదివారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి పాస్టర్ తిమోతి మాట్లాడుతూ క్రిస్మస్ అంటే క్రీస్తు ఆరాధన అని అన్నారు. క్రిస్మస్ పండగ జరుపుకుంటున్న వారిలో అనేక మందికి క్రిస్మస్ యొక్క ముఖ్య ఉద్దేశం తెలియదని చెప్పారు. క్రీస్తు ఈ లోకంలో జన్మించినప్పుడు కాదు మన హృదయాలలో జన్మించినప్పుడే నిజమైన సంతోషం అని అన్నారు. పాప బంధకాల నుండి విడిపించేందుకే యేసు క్రీస్తు ఈ లోకానికి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా క్యాండిల్ లైట్, గాయకులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-మంగళగిరి : పాత మంగళగిరి మంచి కాపరి లూథరన్ దేవాలయంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున పురవీధులలో సువార్త ప్రకటన చేస్తూ దేవుని నామాన్ని ఘనపరుస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో ఆరాధన కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం ప్రత్యేక క్రిస్మస్ ఆరాధన కార్యక్రమం జరిగింది. సంఘ కాపరి దాసిపాల్ సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రెసిడెంట్ గరిక ముక్కు దేవిడ్, డెలికేట్ దాసరి సురేష్, సంఘ పెద్దలు యాట్ల వెంకయ్య, కొండవీటి చిన్న, దాసరి యల్లమంద, బియ్యపు యాకోబు, కనపర్తి అశోక్, తాడిగిరి జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని సమాజ సేవా కార్యక్రమాలు చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి మరిన్ని సమాజ సేవా కార్యక్రమాలు చేయాలని డిస్టిక్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో తాడేపల్లి ప్రాతూరు రోడ్డు వద్ద ఉన్న శ్రీ ఫార్చ్యూన్ హోటల్‌లో ఆదివారం రాత్రి రోటరీ కుటుంబ సమేతంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తాళ్ల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి మరిన్ని సమాజానికి చేరువ అయ్యో సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. జిల్లాలో రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. నిత్యము ప్రజా సేవ చేస్తూ ప్రజలకు చేరువ కావాలని అన్నారు. రోటరీ క్లబ్ తాడేపల్లి అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి మాట్లాడుతూ డిస్టిక్ గవర్నర్ అఫీషియల్ విజిట్ కార్యక్రమం కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి కార్యదర్శి కాట్రగడ్డ శివన్నారాయణ, కోశాధికారి శెట్టి రామకృష్ణ, మాజీ అధ్యక్షులు జంగాల వెంకటేష్, మాజీ కార్యదర్శి కిరణ్ పరుచూరి, కేశవరావు శెట్టి, అసిస్టెంట్ గవర్నర్ వెంకటరత్నం, చంద్రఓబులా రెడ్డి, సుకుమార్ రెడ్డి, గోపూర్ నాగ రాజేష్, వేణుగోపాల స్వామి రెడ్డి, శంకర్ శెట్టి రమేష్, దోనేపూడి క్రాంతి కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేళంగిణి మాత స్వరూపం వద్ద ప్రార్థనలు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఏసు క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా ఎంటీఎంసీ పరిధిలోని బ్రహ్మానందపురం వేళంగిణి మాత స్వరూపం ఫౌండర్ గుంటూరు పార్లమెంటు సెల్ కార్యదర్శి బెజ్జం రామకృష్ణారావు(ఆర్కే) ఆధ్వర్యంలో వేళంగిణి మాత స్వరూపం వద్ద ఏసు క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పాపుల కోసం కన్య మరియ గర్భంలో ఏసుక్రీస్తు జన్మించాడని మన పాపాలను తనపై వేసుకుని సిలువ నెక్కిన దేవుడు ఎవరైనా ఉన్నారంటే అది ఒకే ఒక్క ఏసుప్రభు అని చెప్పుకోవాలని అన్నారు. ప్రపంచం మొత్తం కూడా క్రీస్తు యేసును కొనియాడుతున్నారని అన్నారు. శక్తి కలిగిన నాగపట్నం వేళంగిణి మాత స్వరూపం వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ కోలా న్యూమాన్, జాన్ సుందరం, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బెజ్జం జైపాల్, తాడేపల్లి పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కంచర్ల శివప్రసాద్, నాయుడు ప్రసాద్, నాయుడు మధు, షేక్ బాషా, నాయుడు రవి, తిరుమలశెట్టి రాంగోపాల్ వర్మ, తిరుమలశెట్టి సురేంద్ర వర్మ, ఆంద్రా నాగేశ్వరరావు, భార్గవ్ నాయుడు, అక్షయ్ కుమార్, మట్టిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

పెన్షన్లు, రేషన్ కార్డులు రద్దు చేస్తే ఉద్యమిస్తాం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పేదల సామాజిక పెన్షన్లు, రేషన్ కార్డులు అక్రమంగా రద్దు చేస్తే ఉద్యమిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు. ఆదివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అనర్హత పేరుతో జిల్లాలో 8 నుండి 10 వేల సామాజిక పెన్షన్లు రద్దు చేసేందుకు నోటీసులు జారీచేశారని, ప్రతి సచివాలయ పరిధిలో 20 పెన్షన్లు రద్దు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. ఒక వైపు పించన్ రూ.2500 నుండి రూ.2750లకు పెంచుతున్నట్లు ప్రకటించి మరో వైపు వివిధ కారణాలతో రద్దు చేయడమేమిటని ప్రశ్నించారు. 300 యూనిట్లకు పైన విద్యుత్ వాడకందారులు, 1000 చదరపు అడుగుల స్థలంలో ఇంటి నిర్మాణం, ఫోర్ వీలర్స్ వాహనం బాడుగకు త్రిప్పుకోవడానికి కొన్నా, పెన్షన్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా పెట్రోలు, డీజిల్ వంట గ్యాస్, నిత్యజీవితావసర సరుకుల ధరలు పెరిగిపోయాయన్నారు. ఈ స్థితిలో పెన్షన్లు, కార్డులు రద్దు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, నగర కార్యదర్శి కె.నళినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలపై దాడులు హేయం

విశాలాంధ్ర-మాచర్ల : ప్రశాంతంగా ఉన్న పల్నాడులో టీడీపీ నాయకులు విధ్వంసాలకు పాల్పడటం మంచిది కాదని పల్నాడు జిల్లా ఓబీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు గంజర్ల లక్ష్మి అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఈ నెల 16న మాచర్లలో వైసీపీ బీసీ నాయకులపై టీడీపీ నాయకులు కర్రలు, బండరాళ్లతో చేసిన దాడి దురదృష్టకరమన్నారు. ప్రజాభిమానంతో మాత్రమే గెలుపు సాధ్యమవుతుందని, దాడులు దౌర్జన్యాలతో కాదన్నారు. ఒకవైపు సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నియోజకవర్గ ప్రజలతో మమేకమై సాధించుకున్న ప్రజాదరణతో ఆయన నియోజకవర్గంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయాన్ని గుర్తుచేశారు. బీసీలకు పెద్దపీట వేసిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆశీస్సులు, నియోజకవర్గ ప్రజల ఆదరణ ఉన్నంతకాలం పిన్నెల్లి సోదరులు ఓటమి చవిచూడాల్సిన పనిలేదన్నారు. ఎమ్మెల్యే పీఆర్కేకు నియోజకవర్గ బీసీలు అండగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు పంథా మార్చుకొని ప్రజాదరణకు కృషి చేయాలని ఆమె హితవుపలికారు.

తెనాలిలో క్రిస్మస్ వేడుకలు

నందివెలుగు చర్చిలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

విశాలాంధ్ర-తెనాలి : పట్టణ, పరిసర ప్రాంతాలలో క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. తెనాలి బోస్‌రోడ్డులోని క్రీస్తు దేవాలయంలో విశేషంగా క్రీస్తు ప్రార్థనలు జరిగాయి. చారిత్రాత్మక పేరుపొందిన చర్చికి పరిసర గ్రామాల నుంచి కూడా ప్రజలు హాజరై భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా తెనాలి శాసన సభ్యుడు అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ, అందరూ క్రీస్తు మార్గంలోని గొప్పతనాన్ని తెలుసుకోవాలని, తనవలె తన పొరుగు వారిని ప్రేమించాలని చెప్పారు. క్రీస్తు ఈ లోకంలో అందరిని రక్షించేందుకు వచ్చారని, దశాబ్దాలుగా క్రీస్తు ఆలయాలలో ప్రార్థనలు జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. చీకటిలో వున్న ప్రజలను వెలుగులోకి నడిపించేందుకు యెహోవా తన కుమారుని ఈ లోకానికి పంపడం, అందరికి సంతోషదాయకమని నమ్ముతారని ఆయన చెప్పారు. నందివెలుగు ఇమ్మానియేలు ప్రార్థనా మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎ.భానుప్రసాద్, పార్వతి దంపతులు ఏసుక్రీస్తు పుట్టుకను గురించి వివరించారు. పట్టణంలోని చినరావూరు, ఐతానగర్, చెంచుపేట, మారీసుపేట, చినరావూరు తోట, పినపాడు పలు ప్రాంతాలతో పాటు కొలకలూరు, బుర్రిపాలెం, పెదరావూరు తదితర గ్రామాల్లో ఉదయం, సాయంత్రం పలు చర్చిలలో ఘనంగా ప్రార్థనలు నిర్వహించుకుని తమ భక్తిని చాటుకున్నారు. రాత్రి సమయంలో చర్చిలను విద్యుద్దీపాలతో అలంకరించి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

ఐతానగర్ చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న మహిళలు

లూథరన్ టౌన్ చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న మహిళలు

క్రీస్తు బోధనలు అనుసరణీయం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: సర్వ మానవ సమానత్వం, సౌభ్రాతృత్వం, సహనం, శాంతి, ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ వంటి క్రీస్తు బోధనలు సకల మానవాళికి అనుసరణీయమని శాసనమండలి సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి, డిప్యూటి మేయర్ సజీల, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్యతో కలిసి అప్పిరెడ్డి ఆదివారం గుంటూరు నగరంలోని పలు చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. నార్త్ ప్యారిస్, వెస్ట్ ప్యారిస్, కృపా మినిస్ట్రీస్‌లో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికై ఆయన ఏసయ్యను విశేషంగా ప్రార్థించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ అలజడులు సృష్టించాలని, రాష్ట్రాన్ని అశాంతితో నింపాలని, దుష్ట శక్తులు దుర్మార్గపు ఆలోచన చేస్తున్న ఈ తరుణంలో క్రీస్తు బోధనలే మనకు సరైన దారి చూపుతాయని స్పష్టం చేశారు. శాంతియుత జీవనమే క్రిస్మస్ మనకు ఇచ్చే దివ్య సందేశం అని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ శాంతి, సంతోషం, త్యాగం, ప్రేమ, కరుణకు తార్కాణంగా సాగిన క్రీస్తు జీవన గమనం నేటికీ అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ సజీల, పానుగంటి చైతన్య మాట్లాడుతూ, లోక రక్షకుడు.. సర్వోన్నతుడు.. యేసుక్రీస్తు అని కీర్తించారు.

శ్మశానవాటికల అభివృద్ధికి సహకరించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: మానవతా సేవా సంస్థ గుంటూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం తూర్పు నియోజకవర్గంలోని 4వ వార్డులోని శ్మశాన వాటికలో "పర్యావరణ పరిరక్షణ" కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్మశాన వాటికలో ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించి వివిధ రకాల పూల మొక్కలు, చెట్లు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్మశాన వాటిక మౌలిక అవసరాలు నిమిత్తం విద్యుత్తు నీటి సౌకర్యాలు 10 రోజులలో కల్పిస్తామన్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డు కార్పొరేటర్ షేక్ మహబూబ్, మానవతా సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్రారెడ్డి, పావులూరి రమేష్, ఎన్.రామారావు, వై.రామన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సినీ నటి జయచిత్రకు సన్మానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ప్రముఖ సినీనటి 'జయచిత్ర'ను ఈవీవీ యువ కళావాహిని అధ్యక్షులు వెచ్చా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు ఆదివారం ఉదయం ఘనంగా సన్మానించారు. విద్యానగర్ లోని ఒక ప్రైవేటు అతిథి గృహంలో జరిగిన కార్యక్రమంలో జయచిత్రను వెచ్చ కృష్ణమూర్తి శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సినీ రంగంలో తన అనుభవాలను జయచిత్ర వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవీవీ యువ కళావాహిని సభ్యులు కనకారావు, చిట్టిప్రోలు రఘు, పి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-తాడికొండ: మండలంలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. క్రీస్తు పుట్టుక ప్రాధాన్యత గురించి పలువురు పాస్టర్లు ప్రసంగించారు. తెలుగు బాప్టిస్ట్ చర్చ్ లూథరన్ చర్చి , హెూసన్నా మందిర్, ఫలించు ద్రాక్షావల్లి మినిస్ట్రీస్, ఆర్.సి.యం చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

తేలికపాటి వర్షం.. రైతుల ఆందోళన

విశాలాంధ్ర-తాడికొండ: మండలంలో ఆదివారం తేలికపాటి వర్షం పడింది. ఉదయం నుంచి కారు మబ్బులు కమ్ముకున్నాయి. వర్ష ఛాయలు కనిపించాయి. లాం, దామరపల్లి, ఫణిదం, గరికపాడు, బండారుపల్లి గ్రామాలలో తేలికపాటి వర్షం పడింది. ఇప్పటికే రైతులు వరి కోతలు కోశారు. కొన్నిచోట్ల పొలంపైనే పంట ఉంది. చేతికొచ్చిన పత్తి పంట సైతం తడిసింది. నిత్యం కురుస్తున్న వర్షాల వల్ల వరి, పత్తి రైతులు దెబ్బ తింటున్నారు. వర్షాల ప్రభావంతో రైతు నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అంతర పంటగా కంది సాగు

విశాలాంధ్ర-తాడికొండ: ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా రైతులు అంతర పంటగా కంది పంటను సాగు చేస్తున్నారు. ప్రతి ఏటా రబీ సీజన్లో రైతులు కంది పంటను సాగు చేస్తున్నారు. ప్రధానంగా ఖరీఫ్ సీజన్లో వేసిన కంది పంట పూత, పిందె దశకు చేరింది. రబీ సీజన్లో హైబ్రిడ్ కంది పంటను అంతర పంటగా సాగు చేస్తున్నారు. ప్రధానంగా మినుము పెసర పంటలలో కంది పంటను అంతర పంటగా పండిస్తున్నారు. కొన్నిచోట్ల వేరుగా ఈ పంటను సాగు చేస్తున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడినిచ్చే కంది పంటను రైతులు సాగు చేస్తున్నారు. అంతర పంట ఆశాజనకంగా ఉంది.

ఉపాధ్యాయుల ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-నరసరావుపేట : ఉపాధ్యాయులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయటంతో పాటు మరో 14 డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం పల్నాడు జిల్లా కలెక్టరేట్ ఎదుట ఏపీటీఎఫ్(1938) ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బి.సంపత్ బాబు, టి.శివ నాగరాజు, గౌరవాధ్యక్షులు పి.వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ అక్రమ బదిలీలు, సీపీఎస్ రద్దు, అసంబద్ధ బదిలీలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు.

ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
(గవర్నమెంట్ పార్ట్‌నరెడ్ షెడ్యూల్డ్ బ్యాంక్)
27-29-28, ఎన్.టి.ఆర్. సహకార భవన్, గవర్నర్ పేట, విజయవాడ-520002.
BRCC Dept.: e-mail id: brcc@apcob.org
APCOB

ఖాతాదారులకు ముఖ్య గమనిక

ఆప్కాబ్ మంగళగిరి బ్రాంచ్ యొక్క ప్రియమైన ఖాతాదారులారా, ఫ్లాట్ సి2, దీపిక రెసిడెన్సీ, మంగళగిరి లో ఉన్న మా శాఖను ఫిబ్రవరి 2023న లేదా అంతకు ముందు క్రింద ఇవ్వబడిన చిరునామాలో ఉన్న కొత్త ప్రాంగణానికి మార్చబడుతోంది.
డోర్ నెం.7-551, వివిఆర్ టవర్స్, గౌతం బుద్ధ రోడ్, మంగళగిరి, గుంటూరు జిల్లా. కావున మీరు లాకర్, తదితర సేవలను ఫిబ్రవరి 2023 తర్వాత కొత్త ప్రాంగణంలో కొనసాగించాలని కోరుకుంటున్నాము. మరిన్ని వివరాల కోసం దయచేసి బ్రాంచ్ మేనేజర్ లేదా 77299 14914 ను సంప్రదించండి.
తేది: 26.12.2022 సం/- డిప్యూటీ జనరల్ మేనేజర్ (BOD)

మహత్తరమైనది ఏసు పుట్టిన రోజు..

విశాలాంధ్ర-వినుకొండ : రెండు వేల సంవత్సరాలు పూర్తయినా.. ఇప్పటికీ కరు ణామయుడైన యేసు పుట్టిన రోజును ఎంతో మహత్తరమైన రోజుగా భావిస్తూ.. చర్చిలలో ప్రార్థనలు చేయడం.. ఆ తర్వాత విందు, వినోదాలలో పాల్గొనడం ఆనవాయితీగా వస్తోందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా.. ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి.. దేవుడి కృప ఎల్లవేళలా ఉంటాయని విశ్వసిస్తూ.. రాష్ట్ర, నియోజకవర్గంలోని ప్రజలందరి జీవితాల్లో ఈ క్రిస్మస్ పండుగ ఆనందలను, సంతోషాలను నింపాలని ఆకాంక్షిస్తూ.. శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, వినుకొండ మండలంలోని నరగాయపాలెం గ్రామంలోని చర్చ్‌లో నూతనంగా నిర్మించిన ప్రహరీని ఆయన ప్రారంభించారు.

క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మక్కెన

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ మండలం కొట్టప్పునగర్ గ్రామంలో తేజోమయుని ప్రార్థన మందిరంలో క్రిస్మస్ పండుగ వేడుకల్లో వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ : భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పాయ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి. నియోజకవర్గ ఇన్‌చార్జ్ యార్లగడ్డ లెనిన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. వినుకొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బోసు బొమ్మ సెంటర్‌లో మిఠాయిల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు, ఉపాధ్యక్షులు సుధా గణేష్, ప్రధాన కార్యదర్శి దేసు వెంకట లక్ష్మీనారాయణ, కోశాధికారి దేవతి చిన్న నరసింహారావు, సీనియర్ నాయకులు అచ్యుత వెంకట మూర్తియ్య, గంగిశెట్టి జగదీష్, జయమ్మ, గొడవర్తి సుజాత, గర్రె అనిల్, కొత్త వాసు రామచంద్ర రావు, శావల్యాపురం మండల అధ్యక్షులు శివాజీ వెంకయ్య, ఓబీసీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ పాలడుగు రాజు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఎండ్లూరి వీరయ్య, శావల్యాపురం మండల ప్రధాన కార్యదర్శి పేరయ్య పాల్గొన్నారు.

చర్చికి మైక్ సెట్ బహూకరణ

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ధర్మవరం తెలుగు బాప్టిస్ట్ చర్చికి క్రిస్మస్ సందర్భంగా మైక్ సెట్‌ను సర్పంచ్ గంగారపు లక్ష్మీ వెంకటరెడ్డి వితరణ గావిం చారు. పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెలి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెలి వెంకటరామిరెడ్డి సూచనల మేరకు రూ.25 వేల మైక్ సెట్‌ను ఆయన బహూకరించారు. చర్చి కమిటీ సభ్యులు సర్పంచ్ లక్ష్మీ వెంకటరెడ్డిని సన్మానించారు. పాస్టర్ రావెల బాబు, నాగేంద్ల మరియ దాసు, కోటయ్య, దాసు, వార్డు మెంబర్ ఏసు తదితరులు ఉన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి: మునగోటి

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేస్తూ సమసమాజ స్థాపన కోసం ప్రజలను నిత్యం చైతన్యపరిచే భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం క్రోసూరు, అచ్చంపేట, అమరావతి, పెదకూర పాడు మండలాల్లో, గ్రామాల్లో ఈ నెల 26వ తేదీన ఘనంగా నిర్వహించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న భారతదేశంలో సీపీఐ ఆవిర్భవించింద న్నారు. బ్రిటీష్ దేశస్థులను ఈ దేశాన్ని విడిచిపోవాలని పోరాటాలు చేసి దేశ స్వాతం త్రం కోసం ప్రజలను చైతన్యప రుస్తూ అనేకమంది కార్యకర్త లను త్యాగం చేసిన పార్టీ సీపీఐ అన్నారు. స్వాతంత్ర అనం తరం నిజం నవాబ్ తెలం గాణను దేశంలో వీలీనం చేయక ప్రజల మానప్రాణాలకు విలువ్వనివ్వక బానిసల కన్నా హీనంగా చూస్తున్న తరుణంలో దున్నేవానికి భూమి కావాలని పోరాటం చేసి లక్షలాది ఎకరాలు ప్రజలకు పంచి పెట్టింది సీపీఐ అన్నారు. వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం పోరాటం చేసింది నాడు జరిగిన సాయుధ పోరాటంలో ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా సుమారు నాలుగు వేల మంది కార్యకర్తలను కోల్పోయిం దని గుర్తుచేశారు నాటి నుంచి నేటి వరకు అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. అంతటి ఘన చరిత్ర కలిగిన సీపీఐ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని వాడవాడలో రెపరెపలాడే ఎర్రజెండాలతో కార్యకర్తలు, నాయకులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు పట్టణ సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

విశాలాంధ్ర-శావల్యాపురం : మానవత్వాన్ని చాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తున్నాయని పాస్టర్ చీకటి యోహేజ్కేలు అన్నారు. క్రిస్మస్ పర్వది నాన్ని పురస్కరించుకొని మండలంలోని తదితర గ్రామాలలోని చర్చిలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే క్రైస్తవ సోదరులు చర్చిలను అందంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఏసుక్రీస్తు గీతాలను ఆలపించారు. శావల్యా పురంలోని విమోచనా ప్రార్థనా మందిరంలో పాస్టర్ చీకటి యోహే జ్కేలు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్టర్లు యోహేజ్కేలు, రాక్ ప్రశాంత్, నిశాంత్‌లు భక్తు లకు క్రిస్మస్ సందేశాన్ని వినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. పద్మనాభుని కోటేశ్వర రావు, న్యాయవాది గంధం వెంకటేశ్వర్లు, అంబోరు సుబ్బారావు, తోట సాంబశివరెడ్డి, ప్రేమ్ కుమార్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్ల సంఘం సెక్రటరీ కస్తూరి చేతుల మీదుగా ఒంటరి మహిళలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం చారు. సోమేపల్లి వెంకటేశ్వర్లు, నిస్సి, ప్రశాంతి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల అభివృద్ధే సంఘం డెయిరీ లక్ష్యం

విశాలాంధ్ర-శావల్యాపురం : గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతుల అభివృద్ధికి దోహ దపడడమే సంఘం డెయిరీ లక్ష్యం అని మేనేజర్ కొత్తపల్లి నాగప్రభు అన్నారు. మండలంలోని గుంటుపాలెంలో గల ఎంపీఐ సెంటర్లో పాల ఉత్పత్తిదారుడు దారా చిన్నరాములు ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందగా బీమా పథకం ద్వారా వారి కుటుంబ సభ్యులకు రూ.50 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నాగప్రభు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు ప్రమాదభీమా పథకాన్ని వర్తింపజేస్తూ ఆపదలో ఉన్న పేద కుటుబాలను సంగం డెయిరీ ఎంతగానో ఆదుకొంటుందని తెలిపారు. సంగం డెయిరీ డైరెక్టర్ గడిపూడి ఆంజనేయులు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే లక్ష్యంగా సంగం డెయిరీ వివిధ రాయితీలు, బోనస్లను అందజేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి ఎంతగానో తోడ్పాటునందిస్తుందని అన్నారు. మిల్క్ సెంటర్ అధ్యక్షులు కృష్ణమూర్తి, ఫీల్డ్ కోఆర్డినేటర్ రామకోటయ్య, ఫీల్డ్ సూపర్‌వైజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా క్రిస్మస్ ప్రార్థనలు

విశాలాంధ్ర-యడ్లపాడు : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా యడ్లపాడు మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిలలో ఆదివారం ప్రార్థనలు నిర్వ హించారు. యేసు బోధనలు ఆచరణీయమని పలువురు పాస్టర్లు బోధించారు. వయోభేదం లేకుండా అందరూ భక్తి కార్యక్రమాలలో పాల్గొన్నారు.

యడ్లపాడులో మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-యడ్లపాడు : యడ్లపాడు గ్రామ అభివృద్ధి కమిటీ, లింగారావు పాలెం విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీపీ, షుగర్ మెడికల్ క్యాంపు యడ్లపాడులోగల పీఆర్ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. దాదాపు 200 మంది పేషెంట్లకు బీపీ, షుగర్ ట్యాబ్లెట్లను రెండు నెలలకు సరిపడా అందజేశారు. ఈ క్యాంపులో వైద్యులు లింగమల మోహన్ భాస్కర్, కందుల రంగారావు, గుంటుపల్లి భవ్య తేజ పాల్గొని రోగులకు తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో యడ్లపాడు అభివృద్ధి కమిటీ సభ్యులు కేతా రామబ్రహ్మం, గోనుగుంట్ల కిరణ్ కుమార్, పోపూరి శ్రీనివాసరావు, ముత్తవరపు వేణుగోపాల్, అరె వంశీ లింగారావుపాలెం విజన్ ఫౌండేషన్ సభ్యులు సామినేని శ్రీనివాసరావు, సీహెచ్ రంగారావు, కోయ రామోజీరావు, కాకాని గోవర్ధన్, రావూరి సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పవిత్ర జీవనమే నిజమైన క్రిస్మస్

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : మనలో ఉన్న అసూయ ద్వేషాలను వదిలి పవిత్రంగా జీవించడమే నిజమైన క్రిస్మస్ అని పాటిబండ్ల ఆర్‌సీఎం చర్చి ఫాదర్ చిన్నబత్తిని ఉదయ్ కుమార్ అన్నారు. నియోజవర్గ పరిధిలోని గ్రామాలలో ఆదివారం క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో ఉపవాసాలతో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు. ఫాదర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ పాపముల నుంచి విముక్తి కలిగించి పరలోక రాజ్యంలో చోటుకల్పించేందుకు ఏసుక్రీస్తు మానవుని రూపంలో ఈ లోకంలో జన్మించాడని అన్నారు. చిన్న పాదర్ నందిగామ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు లోక రక్షకుడని ఆయన పుట్టుకతోనే సమస్త మానవాళికి రక్షణ వచ్చిందన్నారు. అనంతరం వివిధ చర్చిలలో పేదలకు వస్త్రాలు, ఆర్థిక సహాయం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజారోగ్యమే లక్ష్యంగా విలేజ్ క్లినిక్‌లు

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యమని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట మండలం పరిధిలోని తాళ్లచెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించారు. నూతన భవనంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. గ్రామాల్లో ప్రజల ఆరోగ్యంపై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఆస్పత్రికి వెళ్లాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఎన్నో వ్యాధులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చారన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో సుమారు రూ.25 కోట్లతో మండలానికో ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఇప్పుడు మారుమూల గ్రామాల్లో సైతం పేదలకు అన్ని రకాల వైద్యసదుపాయాలు అందుతున్నాయంటే దానికి కారణం సీఎం జగన్‌కి ఉన్న ముందు చూపేనని అన్నారు. మండల వైసీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గ్రామ సర్వేయర్ మృతి

విశాలాంధ్ర-రెంటచింతల : గుంటూరు పట్టణంలోని ఓ ప్రముఖ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని మిట్టగుడిపాడు గ్రామ సర్వేయర్ పాముల మాణిక్యరావు(50) ఆదివారం మృతి చెందినట్లు తహశీల్దార్ కట్టికోట పుల్లారావు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో శనివారం విధి నిర్వహణ సమయంలో హైబీపీకి గురికాగ వెంటనే 108 అంబులెన్స్‌లో నర్సరావుపేటలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం గుంటూరుకు తీసుకువెళ్లినట్లు తెలిపారు. బ్రెయిన్లో బ్లెడ్ క్లాట్ అయి మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు తహశీల్దార్ పుల్లారావు వెల్లడించారు. మృతునికి భార్య సంపూర్ణమ్మ ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. విధి నిర్వహణలో ఉన్న సమయంలో మాణిక్యరావు అకాల మృతి చెందడంపట్ల తహశీల్దార్ పుల్లారావు, మండల వీఆర్వోల సంఘం అధ్యక్షులు పల్లా రామకృష్ణ, వీఆర్వోలు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సీపీఐ వార్షికోత్సవ వేడుకలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పేదల కోసం, అట్టడుగు వర్గాల కోసం, కుల నిర్మూలన కోసం, కుల పీడన, మతసామరస్యం కోసం, ఆర్థిక దోపిడీ లేని సమసమాజ స్థాపన నిర్మాణం కోసం సీపీఐ పోరాడుతోందని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ 98వ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరి వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన 17 పార్టీ జెండాలను ఆవిష్కరిస్తారన్నారు. పెద్దఎత్తున పార్టీ పతాకాలను ఆవిష్కరించి ఒక పండుగ వాతావరణంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. 27వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సాయంత్రం 4 గంటల వరకు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో పాటలు, నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్య కర్తలు, సానుభూతిపరులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, నాయకులు నాయుడు శివ, తన్నీరు వెంకటేశ్వర్లు, బొంతా భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో టీటీడీ సభ్యులు

విశాలాంధ్ర-దుర్గి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బయోగ్రఫీ 'వ్యూహం' మూవీ నిర్మాత, టీటీడీ బోర్డు మెంబర్ దాసరి కిరణ్ కుమార్ ఆదివారం పల్నాడు జిల్లా, దుర్గి మండలం అడిగొప్పల శివారు నిదానంపాడులో వేంచేసియున్న మహాశక్తి పీఠం, శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి సన్నిధిలో అర్చకులతో ప్రత్యేక పూజలు చేయించి, ఆశీర్వచనాలు అందజేశారు. దేవస్థానంలో అన్నదానం నిమిత్తం రూ,1,01,016లు అందజేశారు. ధమాకా మూవీ అమ్మవారి ఆశీస్సులతో సూపర్ సక్సెస్ కావడంతో ప్రముఖ మూవీ దర్శక నిర్మాతలు నక్కిన త్రినాధరావు, హీరో రవితేజ, ఉక్కు సత్యాగ్రహం మూవీ దర్శకులు పులుసు సత్యారెడ్డిలు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఈవో వారిని శేషవస్త్రాలతో సన్మానించారు.

మానవతకు మార్గదర్శి ఏసుప్రభువు

విశాలాంధ్ర-రెంటచింతల : మండలవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను ఆదివారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రార్థనా మందిరాలు, క్రైస్తవ దేవాలయాల్లో అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రెంటచింతలలోని కానుకమాత దేవాలయం, సీయోను భాగ్యం ప్రార్థనా మందిరం, లూథరన్ చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో విచారణ గురువులు వైఎల్ మర్రెడ్డి, ఫాతిమా మర్రెడ్డి, పాస్టర్లు పీటర్ పాల్, ఏసుదానం ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ ఆరాధనల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. బాధలతో, వేదనలతో నలిగిపోయిన జీవితాలకు ఓదార్పునిచ్చేదే క్రిస్మస్ అని, మెండైన విశ్వాసంతో క్రీస్తును ఆరాధిస్తూ హృదయంలో చోటు ఇవ్వడమే మానవ జీవితం పరమార్థమని వారు క్రిస్మస్ సందేశంలో పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో కిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో ఆదివారం క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లో తెల్లవారుజామున ఏసుక్రీస్తు గేయాలు ఆలపిస్తూ క్రిస్మస్ చెట్లను ఊరేగించారు. గ్రామాలలో చర్చిలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. క్రిస్మస్ తాత వేషధారణలు ఆకట్టుకున్నాయి. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు క్రిస్మస్ పండుగ విశిష్టత గురించి, ఏసుక్రీస్తు పుట్టకగురించి వివరించారు. మండలంలో రొంపిచర్ల లో ఏసుమహిమ ప్రార్థన మందిరంలో, సెయింట్ పాల్ సి.యస్.ఐ చర్చిలలో, వడ్లమూడివారిపాలెం గ్రామంలో గల ఏసు కుపా ప్రార్థన మందిరంలో క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.మండలంలో పలుగ్రామాలలో గల చర్చిలలో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.ఈ పండుగను పురస్కరించుకుని రొంపిచర్ల గ్రామ మాజీ సర్పంచ్ పదాల చక్రారెడ్డి గ్రామంలో రెండు ఎస్‌సి కాలనీలలో గల పేదలకు బట్టలు పంపిణీచేశారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కొల్లూరు : క్రిస్మస్ వేడుకలు కొల్లూరు మండలపరిధిలో ఘనంగా జరిగాయి. ఆదివారం క్రిస్మస్ పర్వదినాన్ని పునస్కరించుకుని క్రైస్తవ మతస్తులు ప్రార్థనా మందిరాలకు తరలివెళ్లి ప్రత్యేక ప్రార్థనలతో మునిగితేలారు. కొల్లూరులోని లూథరన్ చర్చి పాస్టర్ యహోషన్, బాప్టిస్టు చర్చి పాస్టర్ కిశోర్, సాల్వేషన్ ఆర్మి చర్చి పాస్టర్ మునిస్వామిలు భక్తులకు క్రిస్మస్‌ను పురస్కరించుకుని శాంతి, దైవ సందేశాలను అందజేశారు.

దేవుని ప్రణాళిక ప్రకారమే క్రీస్తు జననం

విశాలాంధ్ర-విజయపురి సౌత్ : దేవుని ప్రణాళిక ప్రకారమే ఏసు క్రీస్తు భూమిపై జన్మించినట్లు సాగరమాత ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ అన్నారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం సాగరమాత ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమంలో ఆయన దైవ సందేశాన్ని తెలియజేశారు. ఈ లోకములోని మానవులు పాప విమోచనానికై తన రక్తం చిందించి విమోచనం కల్పించినట్లు తెలిపారు. దేవుని విశ్వాసులుగా మన ప్రవర్తన, మన క్రియల ద్వారా ఇతరులలో మార్పు తీసుకుని వచ్చేలా ఉండాలన్నారు. ప్రపంచానికి ఆయన శాంతి, సమాధానం, కరుణ, ప్రేమ, సహనం, వంటి విలువలను చాటి చెప్పినట్లు తెలిపారు. అలాగే దిలన్ ఆఫ్ అబాండెంట్ ఫెలో షిప్ చర్చిలో బ్రదర్ నర్రా పీటర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. షాలోమ్ మినిస్ట్రీలో ఎర్నెస్ట్ పాల్, లూథరన్ చర్చిలో డేవిడ్ బాబు, గ్లోరీ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీలో డానియేల్, బేతేలు ప్రార్థనా మందిరంలో శ్యామ్ కిరణ్, ది పెంత్ కోస్తల్ మిషన్ చర్చిలో జాషువా, ది క్రిస్టియన్ ఫెలోషిప్‌లో తిమోతి, షాలోమ్ మందిరంలో హనన్య, బాప్టిస్ట్ చర్చిలో ప్రభుదాస్, గెత్సేమెన్ ఇవాంజికల్ ఫ్రీ చర్చిలో సామ్యూల్ బాబు, ది గ్లోరీ ఆఫ్ క్రైస్ట్ చర్చిలో కోర్నేలి ప్రార్థనలు నిర్వహించి భక్తులకు దైవ సందేశాన్ని అందించారు.

వాడవాడలా అరుణ పతాకాలను ఆవిష్కరిద్దాం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : భారత కమ్యూనిస్ట్ పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్సవ వేడుక లను వాడవాడలా నిర్వహించా లని బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శి పి. నాగాంజనే యులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని కార్యాలయంలో ఆది వారం ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఏర్పాడిన భారత కమ్యూనిస్ట్ పార్టీ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను ఫణంగాపెట్టి బ్రిటిష్ పాలకులపై రాజీలేని పోరాటాలను నిర్వహించిన ఘనత కమ్యూనిస్టు పార్టీదేనన్నారు. స్వాతంత్ర్యం అనంతరం పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, దున్నే వానికే భూమి అన్న నినాదంతో అలుపెరుగని పోరాటాలను చేసి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారని నాగాంజనేయులు తెలిపారు. కార్మికుల శ్రమదోపిడికి వ్యతిరేకంగా ఉద్యమాలను చేపట్టి 8 గంటల పనిదినాన్ని సాధించుకున్నామన్నారు. చారిత్రక పోరాట నేపథ్యం కలి గిన పార్టీ 98వ ఆవిర్భావం దినోత్సవ వేడుకలను సోమ వారం జిల్లాలో ఎనిర్వహించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కమిటి సభ్యులు గొట్టుముక్కల బాలాజీ, వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బందారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పి. నాగాంజనేయులు

వాడవాడల క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : శాంతి సామరస్యాన్ని సర్వ మానవాళికి అందించిన కరుణామయుడు శాంతిదూత ఏసుక్రీస్తు జన్మదినోత్సవాన్ని ఆదివారం మండలంలో వాడవాడల ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామా ల్లోని చర్చిలలో శనివారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు చూపిన మార్గాన్ని అనుసరిం చాలని పాస్టర్లు శాంతి సందేశాన్ని ప్రభోదించారు. మహిళలు బాలయేసును కీర్తిస్తూ గీతాలను ఆలపిం చారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రీస్తు దేవాలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిడంతో విద్యుత్ దీప కాంతులతో వెలుగొందుతు న్నాయి. క్రిస్మస్ స్టార్లు, ట్రీలను ఏర్పాటు చేసి వేడుకలను నిర్వహించి శుభాకాంక్షలు తెలుపుకుంటూ మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఫలహారాలను పంపిణీ చేశారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం: ఎంపీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. క్రిస్మస్ పర్వదినం సంద ర్భంగా ఆదివారం నిజాంపట్నం మండలంలో క్రిస్మస్ వేడుకలు క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే నూతన దుస్తులు ధరించి అయా గ్రామా ల్లోని చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన ఆవశ్యకతపై సందేశం ఇచ్చారు. నిజాంపట్నంలోని లైఫ్ వే ప్రార్థన మందిరం చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ, దయ, కరుణ, శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనల స్ఫూర్తితో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జెడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, ఎంపీటీసీ సభ్యులు నాజర్ ఖాన్, వైస్ ఎంపీపీ ఉన్నవ చంటి, పాస్టర్ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

కొలనుకొండలో క్రిస్మస్ వేడుక

విశాలాంధ్ర-తాడేపల్లి : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఎంటీఎంసీ పరిధిలోని కొలనుకొండలో సీపీఎం ఆధ్వ ర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. క్రిస్మస్ కేక్‌ను సీపీఎం కొలనుకొండ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కాటగడ్డ శివరామకృష్ణయ్య కట్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం సీని యర్ నాయకులు జొన్న శివశంకరరావు క్రైస్తవ సోదర సోదరీమ ణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సీపీఎం గుంటూరు జిల్లా సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కుంచనపల్లి గ్రామ ఒకటవ శాఖ కార్యదర్శి అమ్మిశెట్టి రంగారావు, కొలనుకొండ శాఖ కార్య దర్శి కాట్రగడ్డ శివన్నారాయణ, గుడిమడ గ్రామ శాఖ కార్యదర్శి నాగ పోగు విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ చేరుకున్న దైవదర్శన పాదయాత్ర

శ్రీ సంత్ సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-విజయపురిసౌత్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ప్రధానాలయ పునర్నిర్మాణం సజావుగా పూర్తయిన సందర్భంగా వైటీడీఏ డిప్యూటీ స్థపతి డా.జటావత్ మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో హాథిరామ్ బావ, బాలాజీ తిరుపతికి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర ఈనెల 18వ తేదీన యాదగిరిగుట్టలో ప్రారంభమై 6 రోజుల పాటు కొనసాగి 7వ రోజు శనివారం విజయపురిసౌత్ సమీపంలోని సేవాలాల్ కీమాలాల్ జంక్షన్ వద్ద శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయానికి చేరుకోగానే ఆలయ ధర్మ కర్త కరంటోత్ పాండు నాయక్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాండు నాయక్ మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణం సజావుగా పూర్తయిన సందర్భంగా డాక్టర్ మోతిలాల్ స్థపతి పాదయాత్ర చేపట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం పాదయాత్ర మాచర్ల మీదుగా సాగింది. కార్యక్రమంలో సేవలాల్ మహారాజ్ ఆలయ అర్చకులు సబావత్ శ్రీను నాయక్, ఆచార్య పాదుకా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీమాన్ బ్రహ్మశ్రీ రామానుజ దాస, భక్తులు బాబులాల్ బావోజీ, నార్య బావోజీ, లచ్చు సాద్, రాజు, హతిరామ్ బావోజీ, మంఘ్తు బావోజి, బాలోజి, టిక్యా బావోజి, నందు, తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, చిలకలూరిపేట

I.A.No.251/2019 in O.S. No. 81/2018

BETWEEN :
గుంటూరు నాగసుధాకరు - పిటిషనర్ /వాది
V/s
శ్రీ రాం రామారావు (died) మరియు వగైరాలు - రెస్పాడెంట్స్/ ప్రతివాదులు

TO
R4 : శ్రీరాం సూర్యతేజ, S/o. లేటు రామారావు
R6: శ్రీరాం విజయచంద్ర, S/o. లేటు రామారావు
పై ఇద్దరి నివాసం ఫ్లాట్ నెం.505, తపస్వి రెసిడెన్సీ, బర్నపేట, నరసరావుపేట

పై నంబర్ దావాలో వారసులను చేర్చుటలో జాప్యము మన్నించమనే పిటిషన్‌లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీకు చేరని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం ది. 29.12.2022న వాయిదా అయిఉన్నది. కావున ఆ రోజు ఉదయం గం.10.30 నిమిషములకు మీరు లేదా మీ లాయరు గారి ద్వారా పై కోర్టులో హాజరువడి మీకు గల అక్షేపణలు తెలుపుకోవలసినది. లేనిచో మీ పరోక్షంలో పిటిషన్ తీర్మానించటం జరుగుతుందని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా:29-12-2022
బి. కోటేశ్వరరావు, న్యాయవాది
చిలకలూరిపేట, సెల్ : 9247108695

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, చిలకలూరిపేట

I.A.No.252/2019 in O.S. No. 81/2018

BETWEEN :
గుంటూరు నాగసుధాకరు - పిటిషనర్ /వాది
V/s
శ్రీ రాం రామారావు (died) మరియు వగైరాలు - రెస్పాడెంట్స్/ ప్రతివాదులు

TO
R4 : శ్రీరాం సూర్యతేజ, S/o. లేటు రామారావు
R6: శ్రీరాం విజయచంద్ర, S/o. లేటు రామారావు
పై ఇద్దరి నివాసం ఫ్లాట్ నెం.505, తపస్వి రెసిడెన్సీ, బర్నపేట, నరసరావుపేట

పై నంబర్ దావాలో వారసులను చేర్చు పిటిషన్‌లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీకు చేరని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం ది. 29.12.2022న వాయిదా అయిఉన్నది. కావున ఆ రోజు ఉదయం గం.10.30 నిమిషములకు మీరు లేదా మీ లాయరు గారి ద్వారా పై కోర్టులో హాజరుపడి మీకు గల అక్షేపణలు తెలుపుకోవల సినది. లేనిచో మీ పరోక్షమంలో పిటిషన్ తీర్మా నించటం జరుగుతుందని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా:29-12-2022
బి. కోటేశ్వరరావు, న్యాయవాది
చిలకలూరిపేట, సెల్ : 9247108695

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, చిలకలూరిపేట

I.A.No.253/2019 in I.A.No.617/2018 in O.S. No. 81/2018

BETWEEN :
గుంటూరు నాగసుధాకరు - పిటిషనర్ /వాది
V/s
శ్రీ రాం రామారావు (died) మరియు వగైరాలు - రెస్పాడెంట్స్/ ప్రతివాదులు

TO
R4 : శ్రీరాం సూర్యతేజ, S/o. లేటు రామారావు
R6: శ్రీరాం విజయచంద్ర, S/o. లేటు రామారావు
పై ఇద్దరి నివాసం ఫ్లాట్ నెం.505, తపస్వి రెసిడెన్సీ, బర్నపేట, నరసరావుపేట

పై నంబర్ దావాలో వారసులను చేర్చుటలో జాప్యము మన్నించమనే పిటిషన్‌లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీకు చేరని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం ది. 29.12.2022న వాయిదా అయిఉన్నది. కావున ఆ రోజు ఉదయం గం.10.30 నిమిషములకు మీరు లేదా మీ లాయరు గారి ద్వారా పై కోర్టులో హాజరువడి మీకు గల అక్షేపణలు తెలుపుకోవలసినది. లేనిచో మీ పరోక్షంలో పిటిషన్ తీర్మానించటం జరుగుతుందని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా:29-12-2022
బి. కోటేశ్వరరావు, న్యాయవాది
చిలకలూరిపేట, సెల్ : 9247108695

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, చిలకలూరిపేట

I.A.No.254/2019 in I.A.No.617/2018 in O.S. No. 81/2018

BETWEEN :
గుంటూరు నాగసుధాకరు - పిటిషనర్ /వాది
V/s
శ్రీ రాం రామారావు (died) మరియు వగైరాలు - రెస్పాడెంట్స్/ ప్రతివాదులు

TO
R4 : శ్రీరాం సూర్యతేజ, S/o. లేటు రామారావు
R6: శ్రీరాం విజయచంద్ర, S/o. లేటు రామారావు
పై ఇద్దరి నివాసం ఫ్లాట్ నెం.505, తపస్వి రెసిడెన్సీ, బర్నపేట, నరసరావుపేట

పై నంబర్ దావాలో వారసులను చేర్చు పిటిషన్‌లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీకు చేరని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం ది. 29.12.2022న వాయిదా అయిఉన్నది. కావున ఆ రోజు ఉదయం గం.10.30 నిమిషములకు మీరు లేదా మీ లాయరు గారి ద్వారా పై కోర్టులో హాజరుపడి మీకు గల అక్షేపణలు తెలుపుకోవల సినది. లేనిచో మీ పరోక్షమంలో పిటిషన్ తీర్మా నించటం జరుగుతుందని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా:29-12-2022
బి. కోటేశ్వరరావు, న్యాయవాది
చిలకలూరిపేట, సెల్ : 9247108695